

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనముగా రాహుల్ గాంధీ 55వ జయంతి వేడుకలు.




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 172 పేజీలు - 08 వెల - 05/-

శనివారం 20-06-2026




## అమరావతికి కొత్త ఊపు..

బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణంలో వేగం పెంచండి.. సీఆర్డీఏ అధికారులకు

# చంద్రబాబు ఆదేశం

- రాజధాని అమరావతిలో బ్యాంక్ స్ట్రీట్ పనులు వేగవంతం చేయాలని సీఎం ఆదేశం
- డిజిటల్ మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచన
- నివాస వ్యయం తగ్గించి, ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం
- ప్రకాశం బ్యారేజీ వద్ద జలక్రీడలతో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు

రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ముఖ్యంగా బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాజధానిని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో, నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి, అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

*సమావేశంలో ప్రధానంగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణ పురోగతిపై సమీక్షించారు. బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన అనుమతుల ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. బ్యాంక్ స్ట్రీట్‌లో కార్యాలయాల ఏర్పాటుకు 13 బ్యాంకులు ముందుకు రాగా, వాటిలో 11 సంస్థలు తమ భవన నిర్మాణ బాధ్యతలను సీపీడబ్ల్యూడీకి అప్పగించాయని అధికారులు సీఎంకు వివరించారు. ఈ నిర్మాణాలను పూర్తి సమన్వయంతో వేగంగా పూర్తి చేసేలా చూడాలని సీఆర్డీఏ అధికారులకు సూచించారు.*

రాజధానిలో డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి అన్నారు. ఫోన్, కేబుల్, ఇంటర్నెట్ వంటి కనెక్టివిటీ సేవల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో డిజిటల్ వసతులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అమరావతిని కేవలం నిర్మించడమే కాకుండా,

మిగతా 2లో

## కోల్‌కతాలో నారా లోకేశ్ జోరు... 5 గంటల వ్యవధిలో ఏకంగా 17

# సమావేశాలు!

- పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా కోల్‌కతాలో మంత్రి లోకేశ్ పర్యటన
- ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సదస్సులో పాల్గొన్న మంత్రి
- కేవలం 5 గంటల వ్యవధిలో 17 మంది పారిశ్రామికవేత్తలతో సమావేశం
- ఐటీసీ, శ్యామ్ ఫెర్రో, విక్రమ్ సోలార్, కోల్ ఇండియా వంటి సంస్థలతో చర్చలు
- ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, అవకాశాలను వివరించిన లోకేశ్



2

సాయికృష్ణ, క్రాంతికుమార్ మరణాలపై సీబీఐ

# విచారణ జరపాలి

- సాయికృష్ణ ఇంటికి జగన్ వెళ్లేంత వరకు ప్రభుత్వం ఎందుకు స్పందించలేదన్న అంబటి
- జగన్ వెళితే తప్ప సీఐ మీద కేసు నమోదు చేయరా అని ప్రశ్న
- మరణాల వెనుక సీఐతో పాటు ఉన్నతాధికారుల హస్తం ఉందని ఆరోపణ



ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన విజయవాడ సాయికృష్ణ మిస్సింగ్ వ్యవహారం, అలాగే క్రాంతికుమార్ అనుమానాస్పద మృతి కేసులపై సీబీఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్

మిగతాది 2లో

# విద్య.. విధ్వంసం



కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

- పదేండ్ల కేసీఆర్ పాలనలో జరిగింది అదే
- కానీ మేం చదువును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం
- అందుకే ఆ శాఖకు మంత్రిగా నేనే కొనసాగుతున్నా
- బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం
- కులవ్యవస్థ నిర్మూలన, సమానత్వం విద్యతోనే సాధ్యం
- విద్యార్థులకు యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్ల పంపిణీ

హైదరాబాద్ :- గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ బడుల మూసివేత కొనసాగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ సర్కారు విద్యాశాఖను విధ్వంసం చేసిందని, ఆ పదేండ్ల అరాచకత్వంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యకు ప్రాధాన్యమిస్తుందనీ, అందుకే ముఖ్యమంత్రిగా తన వద్దే ఆ శాఖను పెట్టుకున్నానని తెలిపారు. ఆ శాఖకు బడ్జెట్ లో 8.5 శాతం నిధులు కేటాయించి, రూ. 26,600 కోట్లను విద్య కోసం వెచ్చిస్తున్నామని తెలిపారు. తరగతి గదుల్లో దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని నమ్మి తాము ముందుకు వెళుతున్నామని చెప్పారు. కుల వ్యవస్థ నిర్మూలనతోనే సమానత్వం సాధ్యమవుతుందన్నారు. కులాల పేరుతో గురుకులాలకు భిన్నంగా అందరికి సమాన విద్యనందించే దిశగా తమ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను తీసుకొస్తోందని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి అవి అందుబాటులోకి వస్తాయన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్ స్టేడియంలో విద్యాశాఖ, వివిధ సంక్షేమ శాఖల సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలతో ఏర్పాటు

మిగతాది 2లో

# రాహుల్ పీఎం,

రేవంత్ మరోసారి సీఎం కావడం ఖాయం



2


- స్టేషన్ ఘన్ పూర్ లో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు
- కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ కేక్ కట్ చేసిన కడియం శ్రీహరి
- కేసీఆర్ కు ప్రజలు ఎలాంటి గుణపాఠం చెప్పారో అందరం చూశామని వ్యాఖ్య
- మోద ప్రభుత్వానికి కూడా అదే రీతిలో బుద్ధి చెబుతారన్న శ్రీహరి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన బర్త్‌డే

# అమెరికా దాడిలో మృతి...

## విశాఖకు చేరిన నావికుడు సురేశ్ మృతదేహం

కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వ విప్ గణబాబు హామీ



- అమెరికా దాడిలో మరణించిన నావికుడు పట్నాల సురేశ్
- విశాఖకు చేరిన సురేశ్ మృతదేహం
- తమ కుటుంబానికి ఆయనే ఏకైక ఆధారమని భార్య ఆవేదన

ఒమన్ గల్ఫ్‌లో అమెరికా జరిపిన సైనిక దాడిలో మరణించిన విశాఖపట్నం వాసి, చీఫ్ మెరైన్ ఇంజినీర్ పట్నాల సురేశ్ (44) మృతదేహం శుక్రవారం నగరానికి చేరుకుంది. ఆయన భౌతికకాయాన్ని చూసి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషాద ఘటనతో శ్రీనివాస్ నగర్‌లోని ఆయన నివాసం ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

జూన్ 10న ఒమన్ గల్ఫ్‌లో ప్రయాణిస్తున్న 'ఎంటీ సెట్టెబెల్లో' అనే ఆయిల్ ట్యాంకర్‌పై అమెరికా దళాలు దాడి చేశాయి. ఈ ఘటనలో ట్యాంకర్‌లోని ముగ్గురు భారతీయ సిబ్బంది మరణించగా, 21 మందిని సురక్షితంగా కాపాడారు. మృతుల్లో పట్నాల సురేశ్‌తో పాటు హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఆదిత్య శర్మ, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన శివానంద్ చౌరాసియా ఉన్నారు. మిగతా ఇద్దరి మృతదేహాలను

మిగతాది 2లో



# దేశంలోనే అతిపెద్ద

## ప్రైవేట్ గోల్డ్ మైన్ ఏపీలో ప్రారంభం

కర్నూలు జిల్లా జొన్నగిరిలో ప్రారంభమైన బంగారు గనుల తవ్వకం

- దేశంలో స్వాతంత్ర్యం తర్వాత ఇదే అతిపెద్ద ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్ట్
- ఏటా 1000 కిలోల శుద్ధి చేసిన బంగారం ఉత్పత్తి చేసే సామర్థ్యం
- బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం
- రామగిరి సహా మరో నాలుగు ప్రాంతాల్లోనూ బంగారు నిక్షేపాల గుర్తింపు

మిగతాది 2లో

# పరీక్ష నిర్వహణ లోపాలవల్లే విద్యార్థుల ఆత్మహత్యలు




2

# కోల్‌కతాలో నారా లోకేశ్ జోరు...

## 5 గంటల వ్యవధిలో ఏకంగా 17 సమావేశాలు!

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే ఏకైక లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐ.సి.సి) ప్లీనరీ సమావేశంలో పాల్గొనేందుకు శుక్రవారం కోల్‌కతా వెళ్లిన లోకేశ్, ఆ కార్యక్రమం ముగిసిన వెంటనే తన అసలు కార్యాచరణ మొదలుపెట్టారు. కేవలం 5 గంటల వ్యవధిలో ఏకంగా 17 మంది పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమై, ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. మధ్యాహ్నం ప్లీనరీ సమావేశం ముగిసిన తర్వాత, లోకేశ్ విరామం లేకుండా పారిశ్రామికవేత్తలతో భేటీల పరంపర కొనసాగించారు. ఈ పర్యటనలో భాగంగా ఎమామీ గ్రూప్ ఆదిత్య అగర్వాల్, వీసా స్టీల్ విశాల్ అగర్వాల్, శ్రీ సిమెంట్ ప్రశాంత్ బంగుర్‌లతో లోకేశ్ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. ఐటీసీ ఛైర్మన్ సంజీవ్ పురితో భేటీ అయి, రాష్ట్రంలో కొనసాగుతున్న హాస్పిటాలిటీ ప్రాజెక్టులు, కుప్పంలో ఏర్పాటు చేస్తున్న హార్టికల్చర్ క్లస్టర్ల పురోగతిపై సమీక్షించారు. శ్యామ్ ఫెర్రో ఛైర్మన్ బ్రిజ్ భూషణ్ అగర్వాల్‌తో సమావేశమై, ఏపీలో రాబోయే వారి గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌కు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) ప్రతినిధులతో సమావేశమై, ఏపీ జెన్‌కోతో భాగస్వామ్యం, పునరుత్పాదక ఇంధనం, రేర్ ఎర్త్స్ వంటి రంగాల్లో కలిసి పనిచేసే అవకాశాలపై చర్చించారు. విక్రమ్ సోలార్ నాయకత్వంతో భేటీ అయి, ఏపీలో సోలార్ సెల్, బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. ఎక్సైడ్ ఇండస్ట్రీస్ ప్రతినిధులతో వారి బ్యాటరీ, ఈవీ తయారీ ప్రణాళికలు, నైపుణ్యాభివృద్ధి భాగస్వామ్యంపై చర్చించారు. బెర్రీ అల్లాయ్స్ వంటి ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న కంపెనీల ప్రతినిధులతో సమావేశమై, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఐ.సి.సి ఐటీ సభ్యులతోనూ ప్రత్యేకంగా సమావేశమై ఏపీలోని ఐటీ, జీసీసీ రంగాల్లోని అవకాశాలను వివరించారు. ఈ వరుస సమావేశాలతో లోకేశ్ తన కోల్‌కతా పర్యటనను పూర్తిగా పెట్టుబడుల వేటకే అంకితం చేశారు.

## దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ గోల్డ్ మైన్ ఏపీలో ప్రారంభం

భారతదేశ బంగారు ఉత్పత్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక రాష్ట్రంగా అవతరించనుంది. కర్నూలు జిల్లా



జొన్నగిరి గ్రామంలో భారీ బంగారు నిక్షేపాలను గుర్తించడమే కాకుండా, వెలికితీత పనులు కూడా అధికారికంగా ప్రారంభమయ్యాయి. స్వాతంత్ర్యం తర్వాత దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ బంగారు గనుల ప్రాజెక్ట్‌గా ఇది నిలవనుంది. జియోమైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.400 కోట్లకు పైగా పెట్టుబడితో ఈ 'జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్'ను చేపట్టింది. సుమారు 598 హెక్టార్ల విస్తీర్ణంలో ఓపెన్-పిట్ మైనింగ్ పద్ధతిలో తవ్వకాలు జరుపుతున్నారు. ఒక్క జొన్నగిరిలోనే దాదాపు 50 టన్నుల బంగారు నిల్వలు ఉన్నాయని అంచనా. పూర్తిస్థాయిలో ఉత్పత్తి మొదలయ్యాక, రాబోయే 15 ఏళ్ల పాటు ఏటా 1000 కిలోల (ఒక టన్ను) శుద్ధి చేసిన బంగారాన్ని ఉత్పత్తి చేయవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం భారత్ ఏటా 800 టన్నులకు పైగా బంగారాన్ని వినియోగిస్తుండగా, దేశీయ ఉత్పత్తి చాలా తక్కువగా ఉంది. కర్ణాటకలోని హుట్టి గనుల నుంచి సుమారు 1.5 టన్నుల బంగారం మాత్రమే ఉత్పత్తి అవుతోంది. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ 2000వ సంవత్సరంలోనే మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో, జొన్నగిరి ప్రాజెక్ట్ దేశీయ ఉత్పత్తికి పెద్ద ఊతమివ్వనుంది. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ప్రతి టన్ను ముడి ఖనిజం నుంచి సుమారు ఒక గ్రాము బంగారాన్ని ఇక్కడ వెలికితీయనున్నారు. జొన్నగిరితో పాటు రామగిరి, జవ్వాకుల, చిగురుకుంట-బిస్నాతం వంటి ప్రాంతాల్లో కూడా బంగారు నిక్షేపాలను గుర్తించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, ఖనిజ రంగంలో దేశాన్ని స్వావలంబన దిశగా నడిపించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## సాయికృష్ణ, క్రాంతికుమార్ మరణాలపై సీబీఐ విచారణ జరపాలి: అంబటి రాంబాబు

అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో సాగుతున్న పోలీసుల దుర్మార్గాలపై తమ పోరాటం ఆగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సాయికృష్ణ ఇంటికి వైసీపీ అధినేత జగన్ వెళ్లి పరామర్శించే వరకు ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆయన నిలదీశారు. "గత నెల 28వ తేదీనే అడ్వకేట్ కనకదుర్గ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. అయినా సరే బాధ్యులైన పోలీసులపై ఎందుకు కేసు నమోదు చేయలేదు? జగన్ ఆ కుటుంబానికి అండగా నిలబడేందుకు వెళ్తే తప్ప సీఐ మీద కేసు నమోదు చేయరా? అంటే రాష్ట్రంలో లాకప్ డెత్ జరిగిందని ప్రభుత్వం పరోక్షంగా అంగీకరించినట్లే కదా" అని ప్రశ్నించారు. సాయికృష్ణ పిన్ని కనకదుర్గ హైకోర్టులో పిల్ దాఖలు చేసిన తర్వాతే అసలు కథ ప్రారంభమైందని, కేవలం సీఐ నాగరాజును సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని మండిపడ్డారు. పేరిపోగు క్రాంతికుమార్ కూడా సదరు సీఐ పెట్టిన థర్డ్ డిగ్రీ టార్చర్ భరించలేకే ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ రెండు మరణాల వెనుక సీఐతో పాటు ఇంకా చాలా మంది ఉన్నతాధికారుల హస్తం ఉందని, వారందరినీ ఈ కేసులో నిందితులుగా చేర్చాలని డిమాండ్ చేశారు. సాయికృష్ణ మృతదేహానికి సంబంధించిన ఫొటోలు, కాళ్లపై ఉన్న గాయాల దృశ్యాలు ఫేక్ అంటూ జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేస్తున్న ప్రచారాన్ని అంబటి రాంబాబు తీవ్రంగా తప్పుపట్టారు. "అవి ఫేక్ ఫొటోలు అయితే సాయికృష్ణను బతికుండగా చూపించండి. ఒకవేళ నేను చూపించిన ఆధారాలు తప్పు అయితే నాపై లీగల్‌గా కేసు పెట్టుకోండి. చనిపోయిన సాయికృష్ణ కుటుంబం తాము జనసేన పార్టీ వారమని స్వయంగా చెబుతున్నా.. కూటమి నాయకులు ఆ ఇంటికెళ్లి పరామర్శించకపోగా, కేసును రాజీ చేయాలని చూడటం సిగ్గుచేటు. కనీసం ఆ తల్లి అడుగుతున్న సాయికృష్ణ అస్థికలను కూడా ఇవ్వకుండా మాయం చేశారు. జనసేన నాయకులుగా ఉండి సొంత క్యాడర్‌కు న్యాయం చేయలేనప్పుడు ఏం ప్రయోజనం?" అంటూ దుయ్యబట్టారు. విపక్షంగా బాధితులకు న్యాయం చేయాలని తాము చూస్తుంటే కూటమి ప్రభుత్వం తమపై బురద జల్లడం దుర్మార్గమన్నారు. సాయికృష్ణ కేసులో తెరవెనుక ఉన్న పాత్రధారులంతా బయటకు రావాలని, అలాగే దళిత యువకుడు క్రాంతికుమార్ కుటుంబానికి కూడా ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార బలంతో సాయికృష్ణ కుటుంబాన్ని మాయ చేసి ఉండొచ్చు కానీ... నిర్వీర్యమైన పోలీస్ వ్యవస్థ పనితీరుపై, ప్రభుత్వ అరాచక పోకడలపై వైసీపీ చట్టపరమైన, రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తుందని అంబటి రాంబాబు హెచ్చరించారు.

## విద్య..విధ్వంసం




వచ్చే ఏడాది నుంచి అవి అందుబాటులోకి వస్తాయన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్ స్టేడియంలో విద్యాశాఖ, వివిధ సంక్షేమ శాఖల సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన సందర్శించారు. రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాతో కలిసి గురుకుల, వసతి గృహ, పాఠశాల విద్యార్థులకు ఏడు వస్తువులతో కూడిన యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్స్ పంపిణీని ఆయన ప్రారంభించారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా గవర్నర్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం భాషా ప్రయుక్త రాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసం ఏర్పడలేదనీ, విద్యార్థుల కలలు సాకారం చేసుకునేందుకు ఆత్మ బలిదానాలు, త్యాగాలతో ఆవిర్భవించిందని గుర్తుచేశారు. విద్యాశాఖను ప్రక్షాళన చేసే క్రమంలో రాష్ట్రానికి ప్రత్యేకంగా తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొస్తున్నామన్నారు. విద్యా కమిషన్ ను ఏర్పాటు చేశామనీ, ఆ కమిషన్ సిఫారసులు అందజేసిందని తెలిపారు. విద్యకు వెచ్చించే వ్యయాన్ని ఖర్చుగా కాకుండా భావి తరాలకు పెట్టుబడిగా తాము భావిస్తున్నట్టు చెప్పారు. ఆరుట్లలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో 'నో అడ్మిషన్' బోర్డును పెట్టారనీ, 1,814 అడ్మిషన్లు ఇచ్చిన తర్వాత కూడా ఇంకా 1,500 దరఖాస్తులు అదనంగా వచ్చాయని చెప్పారు. ఎవరూ ఊహించని విధంగా ప్రభుత్వ బడిలో నో అడ్మిషన్ బోర్డు వచ్చిందనీ, అయినా రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేడంటూ బుద్ధిలేని విమర్శలు చేస్తున్నారని సీఎం తప్పుపట్టారు. పదేళ్లలో గత బీఆర్ఎస్ సర్కార్ గురుకుల విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచలేదని విమర్శించారు. ***తమ ప్రభుత్వం డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు వేసినట్టుగానే వాటిని కూడా చెల్లించేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రీ ప్రైమరీ విధానం తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామన్నారు. రాబోయే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) రాకతో కోట్లాదిమంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారనీ, అందుకే బ్లూ కాలర్ జాబ్స్ వైపు దృష్టి సారించామన్నారు. యువతకు ఇంగ్లీష్ తో పాటు జర్మనీ, జపాన్ తదితర భాషలను నేర్పించి విదేశీ ఉద్యోగ అవకాశాలు అందుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాల్లోకి ఎదగాలనీ, దేశాన్ని నడిపించే శక్తిగా మారాలని ఆకాంక్షించారు. ఒక్క అంబేద్కర్ ఎంతో ప్రభావితం చేశారనీ, ఆయన స్ఫూర్తితో వందలాది మంది అంబేద్కర్ లు తయారు కావాలని పిలుపునిచ్చారు. తలరాతను మార్చే శక్తి చదువుకే ఉందనీ, దానికోసం ఏం కావాలన్నా ఇచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా, స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామనీ, భవిష్యత్తులో విద్యార్థులకు రవాణ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని సీఎం ప్రకటించారు.***

మత్తు వద్దు... జీవితమే ముద్దు : గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా 'మత్తు వద్దు..జీవితమే ముద్దు'అనేనినాదంతో ముందుకెళ్లాలని రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే మంచి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలబడాలన్నారు. ప్రభుత్వం తీసుకునే మంచి నిర్ణయాలను స్వాగతిస్తూనే మద్దతుగా నిలుస్తానని,అదే సమయంలో లోపాలను, తప్పులను ఎత్తిచూపుతూ సరైన సూచనలు చేస్తానని గవర్నర్ అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ ఏర్పాటుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ మాట్లాడారు. మంత్రులు డి.శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, కె.కేశవరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కాలేజీ విద్యా కమిషనర్ శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా దాడిలో మృతి...

### విశాఖకు చేరిన నావికుడు సురేశ్ మృతదేహం

జూన్ 17నే భారత్‌కు తరలించారు. అమెరికా ఆంక్షలను ఉల్లంఘించి ఇరాన్ నుంచి చమురు రవాణా చేస్తున్నందునే ట్యాంకర్‌పై దాడి చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ప్రకటించింది. అయితే, ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు అమెరికా రాయబారికి సమన్లు జారీ చేసి తన నిరసనను తెలియజేసింది. ఈ సందర్భంగా సురేశ్ భార్య భార్గవి మాట్లాడుతూ, "మా కుటుంబానికి ఆయనే ఏకైక ఆధారం. ఇప్పుడు నేను నా ఇద్దరు పిల్లలను ఎలా పెంచాలి?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు) సురేశ్ కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం సురేశ్ అంత్యక్రియలు నిర్వహించారు.

## అమరావతికి కొత్త ఊపు.. బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణంలో వేగం

### పెంచండి.. సీఆర్డీఏ అధికారులకు చంద్రబాబు ఆదేశం

కేవలం నిర్మించడమే కాకుండా, నివాస వ్యయాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పైప్డ్ గ్యాస్ కనెక్షన్లు, ఇండక్షన్ స్టవ్‌ల వాడకాన్ని ప్రోత్సహించడం, డిస్ట్రిక్ట్ కూలింగ్ వంటి ఆధునిక వ్యవస్థలను అందుబాటులోకి తేవడం ద్వారా ఇది సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. రాజధాని సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు చెప్పారు. ప్రకాశం బ్యారేజీకి ఎగువన వైకుంఠపురం వరకు ఏడాది పొడవునా నీరు నిల్వ ఉండేలా చూడటం ద్వారా పర్యాటక అభివృద్ధికి అపార అవకాశాలు ఉంటాయని అన్నారు. జల క్రీడలు, స్విమ్మింగ్ వంటి కార్యకలాపాలను ప్రోత్సహించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో కృష్ణా కరకట్ట నిర్మాణం, ఉండవల్లిలో ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధి, పార్కింగ్ కాంప్లెక్స్, జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణం వంటి ఇతర అంశాలపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ వర్చువల్‌గా పాల్గొనగా, మున్సిపల్, సీఆర్డీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాహుల్ పీఎం, రేవంత్

### మరోసారి సీఎం కావడం ఖాయం: కడియం శ్రీహరి

కేంద్రంలో జరిగిన బర్త్‌డే సెలబ్రేషన్స్‌లో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ కేక్ కట్ చేసిన కడియం.. దేశ, రాష్ట్ర రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో దేశానికి రాహుల్ గాంధీ పీఎం కావడం, ఇటు తెలంగాణలో రేవంత్ రెడ్డి మరోసారి సీఎం కావడం వంద శాతం పక్కా అని కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలంతా రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. "తెలంగాణలో మాకు ఇక ఎదురే లేదు, తిరుగే లేదు అన్నట్లు అహంకారంతో వ్యవహరించిన కేసీఆర్‌కు రాష్ట్ర ప్రజలు ఎలాంటి గుణపాఠం చెప్పారో మనమంతా చూశాం. రానున్న రోజుల్లో కేంద్రంలోని బీజేపీ, మోదీ ప్రభుత్వానికి కూడా దేశ ప్రజలు అదే రీతిలో బుద్ధి చెప్పడం ఖాయం" అని అన్నారు. దేశంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను రాహుల్ గాంధీ ఒంటరిగా ఎండగడుతున్నారని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు, అణగారిన వర్గాల బాధితులకు అండగా ఉంటూ పార్లమెంట్‌లో రాహుల్ గళం విప్పుతున్నారని ప్రశంసించారు.

## పరీక్ష నిర్వహణ లోపాలవల్లే విద్యార్థుల ఆత్మహత్యలు

- బాధిత కుటుంబాలకు రూ.కోటి పరిహారమీవ్వాలి : ప్రధానికి 'కాక్రోచ్' పార్టీ చీఫ్ లేఖ
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్
- నేడు జంతర్ మంతర్ వద్ద ధర్నా




న్యూఢిల్లీ :- దేశంలో పరీక్షల నిర్వహణలో జరుగుతున్న అవకతవకలు, పేపర్ లీక్‌ల వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్ష? నిర్వహణ లోపాల వల్లే విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నాయనీ, నీట్ బాధిత కుటుంబీకులకు రూ.కోటి నష్ట పరిహారం ఇవ్వాలని సీజేపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రధాని మోడీకి లేఖ రాశారు. ప్రవేశ పరీక్షల వివాదాల వల్ల ఆందోళనకు గురై ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని దీప్కే డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణపై విద్యార్థుల్లో ఆందోళన నెలకొన్నదని, దీని వల్ల ఆ విద్యార్థుల మానసిక ఆరోగ్యం క్షీణిస్తున్నట్టు పేర్కొన్నారు. భారమైన హృదయంతో లేఖ రాస్తున్నానని, మన భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారిన ఈ అంశంపై ప్రధాని తక్షణమే స్పందించాలని కోరారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని వేడుకున్నారు. ఇటీవల దేశవ్యాప్తంగా 11 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నట్టు వివరించారు. అందులో ఐదు మరణాలు గత 48 గంటల్లోనే సంభవించాయని పేర్కొన్నారు. గత రెండు నెలల్లో ఆత్మహత్యలకు పాల్పడిన పలువురు విద్యార్థుల కుటుంబాలను తాను వ్యక్తిగతంగా కలుసుకున్నానని వివరించారు. వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీ సంఘటనలు, రీ-టెస్ట్ ఒత్తిడికి తట్టుకోలేక తీవ్ర మనస్తాపంతో ఉసురు తీసుకుంటున్న విద్యార్థుల కుటుంబాలలో తీవ్ర మానసిక ఆందోళనను రేకెత్తిస్తోందని పేర్కొన్నారు. ఈ ఒత్తిడి యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందని, ఈ ఘోరమైన ధోరణి తగ్గకపోగా, మరింత తీవ్రమవుతోందని వివరించారు. ఈ విషయంలో ప్రధాని మోడీ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. రీ-ఎగ్జామ్‌పై అపనమ్మకం ఏర్పడడం వల్ల విద్యార్థుల్లో ఆందోళన ఎక్కువైందని పేర్కొన్నారు. జీవితం మొత్తం కష్టపడి పిల్లలను చదవిస్తే, ఆ కుటుంబాలు ఇప్పుడు పిల్లల్ని కోల్పోతున్నాయని అభిజిత్ దీప్కే ఆందోలన వ్యక్తం చేశారు. పిల్లలను కోల్పోయినా.. భరించలేని మానసిక వేదనతో పాటు, ఈ కుటుంబాలు ఇప్పుడు ఆర్థికంగా కూడా భారీగా నష్టపోయాయని పేర్కొన్నారు. పిల్లల మంచి భవిష్యత్తు కోసం చాలా కుటుంబాలు పెద్ద మొత్తంలో విద్యా రుణాలు తీసుకున్నాయని, అయితే విద్యా వ్యవస్థలోని లోపాలతో వారి ఆశలు ఆడియాశలయ్యాయని వివరించారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విద్యాపరమైన నిరాశ కారణంగా ఇకపై ఏ యువ విద్యార్థి బలికాకుండా ఉండేందుకు అవసరమైన నిర్మాణాత్మక సంస్కరణలను తీసుకురావలని ప్రధాని మోడీకి సూచించారు. పరీక్షల నిర్వహణలో వైఫల్యాలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జవాబుదారీతనంతో ఉండాలని కోరారు. విద్యా వ్యవస్థలో జరుగుతున్న వరుస లోపాలు, పేపర్ లీకేజీల వల్ల ప్రజల్లో నమ్మకం పోయిందని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

### నేడు జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన

కాక్రోచ్ జనతాపార్టీ నేడు రెండోసారి తన నిరసన ప్రదర్శనను చేపట్టనుంది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తన నిరసనలను కొనసాగించనుంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చింది. అంతకుముందు, జూన్ 6న చేపట్టిన నిరసన కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షలు, నియామక పరీక్షల్లో జరిగిన అవకతవకల ఆరోపణలపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే, మొదటి నిరసనకు మంచి స్పందన రావడంతో, ప్రస్తుతం ఉద్యమాన్ని దేశంలోని ఇతర నగరాలకు కూడా విస్తరించాలని సీజేపీ యోచిస్తోంది. ఇప్పటికే బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టింది.

# మాధవినగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'గ్రీవెన్స్ డే'

**ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆదేశం**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మాధవినగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్-డే (ప్రజా సమస్యల పరిష్కార వేదిక - ౹ా+=ా) కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజల నుండి ఆమె స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ పరిధిలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల వినతులను అత్యంత ఓర్పుతో ఆలకించిన గౌరు చరితారెడ్డి , వాటిపై సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా, తక్షణమే పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే తమ ప్రాధాన్యతని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మరియు అర్జీదారులు పాల్గొన్నారు.

# 7734 మంది రైతు కుటుంబాలకు5.32 కోట్ల లబ్ధి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 19: అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మొదటి విడత పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహిస్తున్నట్లు బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. సుఖీభవ పిఎం కిసాన్ పథకం ఏడాది మొదటి విడత పంపిణీ కార్యక్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఏఓ తెలిపారు. బండి ఆత్మకూరు మండలంలో 7734 రైతు కుటుంబాలకు ఈ పథకం ద్వారా ఐదు కోట్ల 32 లక్షల రూపాయల లబ్ధి పొందుతారని ఏవో తెలిపారు. ఈ విడతలో రాష్ట్ర ప్రభుత్వం వాటాగా ఒక్కొక్క రైతుకు ఐదువేల రూపాయలు, కేంద్రం ఆటా కింద 2000 తో కలిపి మొత్తం 7000 రూపాయలు ప్రతి రైతు కుటుంబానికి జమవుతుందని తెలిపారు. ఒప్పో రైతు కుటుంబానికి కేంద్రం 6000 సాయంతో రాష్ట్ర ప్రభుత్వంఱ 14000 కలిపి ఈ ఏడాదికి 20,000 ఇస్తుందని అన్నారు. మరోవైపు విశిష్ట సంఖ్య కలిగి ఆధార్ బ్యాంకు ఖాతాలో ఎన్పీసీఐ లింకు చేసుకున్న రైతులు మాత్రమే లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. రైతులు ఫార్మర్ ఐడి కొరకు రిజిస్ట్రేషన్ చేసుకొని తమ ఖాతాలను ఆధార్తో తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని వెల్లడించారు. ఈ పథకంపై సందేహాలనువృత్తి కోసం స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బంది లేదా, 155251 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉన్నదని తెలిపారు. అన్నదాత సుఖీభవ బియ్యం కిసాన్ పథకం కు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న స్థానిక రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు ద్వారా తమ సమస్యలను తెలుపుకోవాలని సూచించారు. ప్రతి గ్రామ రైతు సేవా కేంద్రంలో అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ మొదటి విడత పి ఎమ్ కిసాన్ ఉత్సవ దివాస్ కార్యక్రమం నిర్వహిస్తామని ఏవో పవన్ కుమార్ వివరించారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పై తహసీల్దార్ విచారణ



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 19 : యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పై తహసిల్దార్ పద్మావతమ్మ శుక్రవారం బండి ఆత్మకూరులో విచారణ నిర్వహించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ద్వారా లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి నేరుగా అందేలా ప్రభుత్వ చర్యలలో భాగంగా మూడు నెలల క్రితం ఈ సర్వేను గ్రామాలలో నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలను సచివాలయాల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. ఈ కుల గణనకు సంబంధించి ఏవైనా తప్పులు ఉంటే, వాటిని సరిదిద్దేందుకు శుక్రవారం నాటి నుండి ఈనెల 24వ తేదీ వరకు కులాలకు సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని సరిదిద్దుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. వీటిలో ఏదైనా తప్పులు ఉంటే రెవెన్యూ శాఖ ద్వారా విచారించి తప్పులను సరి చేయడం జరుగుతుందని తహసిల్దార్ పద్మావతమ్మ పేర్కొన్నారు. దీనికి సంబంధించి గ్రామంలో పలువురి ఇళ్ల వద్దకు వెళ్లి తాసిల్దార్ కుల గణనకు సంబంధించి విచారించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అక్బర్ తో పాటు బండి ఆత్మకూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, జాకీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనముగా రాహుల్ గాంధీ 55వ జయంతి వేడుకలు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు అయినటువంటి రాహుల్ గాంధీ 55వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు నంద్యాల టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో ఇంచార్జి సాకలి పుల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అభ్యర్థి అబ్రహం , సీనియర్ నాయకుడు వాసు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయపాల్ కేకు కట్ చేసి రాహుల్ గాంధీ జిందాబాద్, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ రెండుసార్లు మన భారతదేశంలో చూడ పాదయాత్ర చాట్ చేసి పూర్తి చేసిన తర్వాత ఈ మధ్యకాలంలో యువకులకు ఈ యొక్క మోడీ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వివరించే విధంగా భారత దేశంలో ఆనాటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ తో నేటి ప్రధానమంత్రి మోడీ ని పోల్చుకోవడము నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని చెప్పారు. ఆనాటి ప్రధానమంత్రి ఎన్నో పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా వారి ఆస్తులను ఖర్చు చేసి స్వతంత్రంగ పోరాడి వారి ప్రాణాల్ని అడ్డుకొచ్చి రాహుల్ గాంధీ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఎల్టిటి వారి చేతిలో తమిళనాడు గ్రామంలో అసలు వాడడం జరిగిందని తెలిపారు. అటువంటి నాయకులతో మోడీ పోల్చుకును చాలా అవివేకము అని మోడీ వచ్చిన తర్వాత జీఎస్టి రద్దు, జిఎస్టి నోట్ల రద్దు చేసి పేద ప్రజల గ్యాస్ సిలిండర్ అలాగే డీజిల్, పెట్రోల్ ధరలు నాలుగు సార్లు పెంచడం రైతులకు ఉపయోగం లేని పరికరాలు తెచ్చుకుంటూ వారిని మభ్యపెట్టడం తప్ప వారి చేసింది ఏమీ లేదని ఈ సందర్భంగా దాసరి చింతలయ్య తెలియజేయడం జరిగింది. అనంతరం ఇన్చార్జి చాకలి పుల్లయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి గతం జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వానికి ఇందిరాగాంధీ ప్రభుత్వానికి పోల్చుకోవడం వదిలేస్తున్నామని చెప్పి తెలియజేయడం జరిగింది. మోడీ కేవలం విదేశాలకు తిరగడం తప్ప భారతదేశంలో ఏమి సాధించింది లేదు అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నంద్యాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి చింతలయ్య మరియు నంద్యాల ఇంచార్జ్ సాకలి పుల్లయ్య , జిల్లా ఉపాధ్యక్షులు అబ్రహం, సీనియర్ నాయకుడు వాసు, ఎస్సీ సెల్ అధ్యక్షులు జైపాల్ మరియు పట్టణ కాంగ్రెస్ ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

# నీట్ (ఎన్ ఈ ఈ టి) పరీక్షా కేంద్రాలను తనికీ చేసిన నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్ .





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. ఈనెల 21వ తేదీన జరగనున్న నీట్ (ఎన్ ఈ ఈ టి) ప్రవేశ పరీక్ష? అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం జావళి ఐపీఎస్,1 టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి మరియు పోలీసు సిబ్బందితో కలిసి వివిధ పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, భద్రతా చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా జావళి ఐపీఎస్ పరీక్షా కేంద్రాల నిర్వాహకులు, కో-ఆర్డినేటర్లు మరియు బందోబస్తు సిబ్బందితో మాట్లాడారు. పరీక్షలు అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**ముఖ్య సూచనలు**

పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఉంచాలి. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎగ్జామ్ కో-ఆర్డినేటర్లు మరియు పోలీస్ సిబ్బంది పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్ష రాసే విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# ఇంధనాన్ని పొదుపు చేద్దాం... పర్యావరణాన్ని కాపాడదాం!

- రెండు ఆర్టీసీ బస్సుల్లో తుగ్గలికి తరలివెళ్లిన కలెక్టర్, జేసీ, జిల్లా అధికారులు
- సొంత డబ్బులతో టికెట్లు కొనుగోలు చేసి ఆదర్శంగా నిలిచిన వైనం







పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ ఇంధన వినియోగాన్ని తగ్గించి, ఇంధన పొదుపుతో పాటు పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పిలుపునిచ్చారు. శుక్రవారం పత్తికొండ నియోజకవర్గంలోని తుగ్గలి మండలంలో నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (౹ా+=ా) కార్యక్రమం, అలాగే జొన్నగిరి గోల్డ్ మైన్స్‌లో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు జిల్లా అధికారులతో కలిసి వినూత్నంగా తరలివెళ్లారు. సాధారణంగా కాన్వాయ్‌లలో వెళ్లే అధికారులు, ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు స్వయంగా రెండు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం విశేషం. అంతేకాకుండా, బస్సులో ప్రయాణించిన అధికారులందరూ తమ సొంత డబ్బులతో టికెట్లు కొనుగోలు చేసి ప్రయాణించి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, సాధారణ ప్రజలు సైతం ఇంధన పొదుపు చర్యల్లో భాగస్వాములు కావాలన్నారు. సాధ్యమైనంత వరకు వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, ఆర్టీసీ బస్సులు వంటి ప్రజా రవాణా వ్యవస్థలను అలవాటు చేసుకోవాలని కోరారు. దీనివల్ల ఇంధనం ఆదా అవ్వడమే కాకుండా పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టి, ప్రకృతికి ఎంతో మేలు జరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

ఈ వినూత్న ప్రయాణంలో కలెక్టర్, జేసీలతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి (ఱ=ా) సి. వెంకట నారాయణమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, సీపీఓ భారతి, జిల్లా పరిషత్ సీఈఓ రమణారెడ్డి, సమాచార శాఖ డీడీ జయమ్మ, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, డీపీఓ భాస్కర్, డ్వామా పీడీ నరసింహా రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మనోహర్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డీఎస్ఓ రాజా రఘువీర్, డీసీహెచ్ఎస్ డా. జఫ్రుల్లా, ఇంచార్జి డీఎంహెచ్వో డా. భాస్కర్ మరియు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు.

- ప్రారంభించిన డాక్టర్ రామకృష్ణ రెడ్డి.
- చదరంగం మేథో శక్తిని, ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో అమెచ్యూర్ నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం క్రీడ వలన బాలలలో మానసిక వికాసం కలుగుతుందని, చదరంగం క్రీడ విద్యార్థులలో గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం, ఓటమి చెందాక తిరిగి గెలవాలనే పట్టుదల పెంచే క్రీడా అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం మేధో శక్తిని,ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని అన్నారు. తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు. నిరంతర సాధన ద్వారా చదరంగంలో మెలకువలను, నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు విజయనగరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ చెస్ బోర్డుపై పావులు కదిపి చదరంగం పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిటర్ సుజాత, కోచ్ సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సారా మానితే ఉపాధి అవకాశాలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 19: నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సాధు రవికుమార్ సూచనల మేరకు బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారపురెడ్డి కుంట చెంచుగూడెంలో నాటు సారా తయారీ అమ్మకాల నివారణ పై ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో ఎక్సైజ్ శాఖల అధికారులతో పాటు, మండల విద్యాశాఖ అధికారి యశోద తోపాటు పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. నాటు సారా తాగడం వల్ల, అమ్మడం వల్ల, జరిగే నష్టాలను గురించి వివరిస్తూ, సారా వృత్తికి స్వస్తి చెప్పి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల ద్వారా గౌరవప్రదమైన జీవితాలను సాగించాలని పిలుపునిచ్చారు. నాటు సారా తయారీని పూర్తిగా మానుకుంటే ప్రభుత్వం తరపున 15వేల రూపాయల ఆర్థిక సాయం అందించి కూరగాయల వ్యాపారం కిరాణా దుకాణాలు గొర్రెలు బర్రెల పెంపకం వంటి స్వయం ఉపాధి మార్గాలను కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. యువకులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి డిఆర్డిఏ ఉపాధి హామీ పథకం ద్వారా డ్రైవింగ్ టైలరింగ్ కంప్యూటర్స్ వంటి కోర్సులలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని అన్నారు. చెంచుగూడెంలలోని పిల్లల భవిష్యత్తు కొరకు గురుకుల పాఠశాలల్లో ప్రత్యేకంగా సీట్లు ఇప్పించి వారి ఉన్నత చదువులకు పోటీ పరీక్షలకు మెటీరియల్స్ అందించి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాటు సారా మహమ్మారి వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై చెంచులకు అవగాహన కల్పించారు.

గిరిజనులు సారా వృత్తికి స్వస్తి చెబితే, అటువంటి వారిని గుర్తించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం 2.0' కార్యక్రమంలో భాగంగా

# రెండేళ్లలో అభివృద్ధి,

## సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత: కమ్మరి పార్వతమ్మ





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పుట్టపర్తి నియోజకవర్గంలోని సాయి ఆరామంలో శుక్రవారం నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" నియోజకవర్గ స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు మరియు సుపరిపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, సామాజికాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రభుత్వ పాలనలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, మండల కన్వీనర్లు, కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పొదుపు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యవసర సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

**- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో రహదారులు, డ్రైనేజీ కాలువలు పూర్తిగా అధ్వానంగా ఉన్న ప్రాంతాల్లో అత్యవసర పనులను చేపట్టేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. శుక్రవారం ఆయన బుధవారపేట, హరిజనవాడ, హబీబ్ ముబారక్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం గణేష్ నగర్, మదర్ ల్యాండ్, రాంప్రియ నగర్, ధనలక్ష్మి నగర్, మారుతి మెగా సిటీ ప్రాంతాల్లో పర్యటించారు. సమస్యాత్మకంగా మారిన రహదారులు, డ్రైనేజీ కాలువలను సందర్శించి పరిష్కార మార్గాలకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మురుగు నీరు పూర్తిగా ప్రవహించని డ్రైనేజీ కాలువలు, వాహనాలు వెళ్లలేని రహదారులకు వెంటనే డబ్ల్యూబీఎం రహదారులు నిర్మించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏవైనా సమస్యాత్మక అంశాలు ఉన్నప్పుడు అందులో సాధ్యాసాధ్యాలను పరిశీలించి, అంతవరకు తాత్కాలిక నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, సానిటేషన్ సూపర్వైజర్ రమేష్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, డీఈఈ నరేష్, ఏఈ జనార్ధన్, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ దివాకర్, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపుకు అధికారుల వినూత్న అడుగు.

- వ్యక్తిగత వాహనాలకు బదులు బస్సుల్లో ప్రయాణించిన జిల్లా యంత్రాంగం.
- "వన్ మంత్ - ఫోర్ విజిట్"లో ఆదర్శంగా నిలిచిన నంద్యాల అధికారులు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఇంధన పొదుపు కేవలం నినాదంగా కాకుండా ఆచరణలో కూడా సాధ్యమేనని నంద్యాల జిల్లా అధికారులు నిరూపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం వ్యక్తిగత వాహనాలను పక్కనపెట్టి, సమిష్టిగా బస్సుల్లో ప్రయాణిస్తూ ప్రజలకు ఆదర్శవంతమైన సందేశాన్ని అందించింది. శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి హాజరయ్యేందుకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ ప్రాంగణం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంధన పొదుపు ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజలకు సందేశం ఇచ్చే ముందు అధికారులు స్వయంగా ఆచరణలో చూపించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జిల్లా, డివిజనల్, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు విడివిడిగా వాహనాలు వినియోగించకుండా బస్సుల్లో సమిష్టిగా ప్రయాణించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని చెప్పారు. "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమం ప్రతి పర్యటనలో ఇదే విధానాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సంయుక్త తనిఖీలు, సమావేశాలు, అధికారిక పర్యటనల సందర్భాల్లో ఒకే వాహనాన్ని వినియోగించడం ద్వారా ఇంధన వినియోగం తగ్గడమే కాకుండా ప్రభుత్వ వ్యయాలు కూడా ఆదా అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ చర్య ప్రజల్లో ఇంధన పొదుపుపై మరింత అవగాహన పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# దివ్యాంగు రాలికి నిత్యవసర సరుకులు పంపిణీ.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని రాయల్ కాంపౌండ్ కు చెందిన సావిత్రి అనే నిరుపేద దివ్యాంగురాలు కు గత మూడు నెలల క్రిందట ఆమె ఆర్థిక పరిస్థితి గమనించి డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో నంద్యాల బ్లడ్ బ్యాంక్ ఎండి బ్లడ్ అచ్చు సహకారంతో నిత్యవసర సరుకులు మరియు బియ్యం ప్యాకెట్ అందించడం జరిగినది. దివ్యాంగులకు ఎల్లప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని బ్లడ్ అచ్చు హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో నంద్యాల బ్లడ్ బ్యాంకు సిబ్బంది ప్రవీణ్, మనోహర్, పవన్, శివ,నాగార్జున, రహెల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు ఓటర్ల సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఓటర్ల సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో బి ఎల్ ఓ లతో కలిసి ఓటరు జాబితాని పరిశీలించి స్థానిక ఓటర్లలో తీవ్ర వ్యతిరేకత, సర్వత్రా విమర్శలు రాకుండా ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ప్రతి ఇంటికి వెళ్ళి నిర్వహించాలి అని బి ఎల్ ఓ లు సచివాలయాల్లో నిర్వహించడం గమనార్హం ప్రతి ఇంటికి వెళ్లి నిర్వహించాలి అని ఆయన అన్నారు. పోలింగ్ బూత్ పరిధిలో ప్రజలకు బి ఎల్ ఓ లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాల్సిన బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కురువలపై దాడులను సహించేది లేదు

**ఎంపీ బస్తీపాటి నాగరాజు తీవ్ర ఖండన**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జిల్లాలో ఇటీవల కాలంలో కురువ కులస్థులపై వరుసగా జరుగుతున్న దాడులను కర్నూలు పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) బస్తీపాటి నాగరాజు తీవ్రంగా ఖండించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో కురువ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని డార్జీలింగ్‌లో జరుగుతున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశాలలో పాల్గొంటున్న ఆయన, అక్కడ నుంచే ఒక ప్రకటన ద్వారా ఈ దాడులపై తీవ్రంగా స్పందించారు. కాంట్రాక్టర్ రంగన్నపై దాడి హేయమైన చర్య: కర్నూలు పట్టణంలో ప్రముఖ కాంట్రాక్టర్ రంగన్నపై జరిగిన దాడి అత్యంత హేయమైన చర్య అని ఎంపీ నాగరాజు అభివర్ణించారు. సమాజంలో ఇలాంటి భౌతిక దాడులకు తావులేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరకబోమని హెచ్చరించారు. బాధితులకు అండగా ఉంటాం - ఎంపీ: ప్రస్తుతం తాను అధికారిక పర్యటనలో ఉన్నందున, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశాలు ముగిసిన వెంటనే కర్నూలుకు చేరుకుని బాధితులను నేరుగా పరామర్శిస్తానని ఎంపీ నాగరాజు తెలిపారు. బాధితులకు తమ ప్రభుత్వం, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కురువ కులస్థులపై దాడులకు తెగబడిన ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని, వారిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకునేలా చూస్తామని ఆయన స్పష్టం చేశారు.

# గడివేముల పెసరవాయి గ్రామాలలో గ్రామసభలు..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం లో నిర్వహించిన గ్రామసభను పలు అంశాల పైన చర్చించడం జరిగింది, గడివేముల గ్రామ సచివాలయంలో సింగిల్ విండో చైర్మన్ దేశం సత్యనారాయణ రెడ్డి ఎంపీడీవో వాసుదేవగుప్త , పెసర వాయి గ్రామంలో గ్రామ టిడిపి నాయకురాలు ఒడ్డు లక్ష్మీదేవి , స్పెషల్ ఆఫీసర్ వీరశేఖర్ పాల్గొన్నారు ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాలలో ఎక్కడ తాగులూరు ఇబ్బంది లేకుండా చూడాలని, వీధిలైట్ల మరమ్మత్తుల గురించి ,పరిశుద్ధ కార్మికుల వేతనాల గురించి పలు అంశాలపై గురించి సమావేశంలో చర్చించడం జరిగింది, అదేవిధంగా గ్రామంలో ఎస్ ఐ ఆర్ సర్వే సమగ్రంగా నిర్వహించాలని, అదేవిధంగా యునైటెడ్ ఫ్యామిలీ సర్వే పై చర్చించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది పంచాయతీ సెక్రెటరీలు ప్రజలు పాల్గొన్నారు..

# రైతులకు శాశ్వత సాగునీటి భద్రతే లక్ష్యం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి





పల్లె వెలుగు - డోన్ డోన్ నియోజకవర్గంలోని రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం డోన్ మండలంలోని కొత్తబుర్జు గ్రామ సమీపంలో ఉన్న తిప్పమ్మ కుంట, వెంగళం కుంటలను ఆయన సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుల ప్రస్తుత పరిస్థితి, నీటి నిల్వ సామర్థ్యం, వాటికి చేపట్టాల్సిన అత్యవసర అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా చూసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునే విధంగా చెరువుల పునరుద్ధరణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. "చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయి. దీనివల్ల రైతులతో పాటు గ్రామ ప్రజల తాగునీటి సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ప్రజల అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని, నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నీటి వనరులను వృద్ధి చేయడం ద్వారా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహులు,నాగేశ్వర్ రెడ్డి, దస్తగిరి, రాజేష్, కమతం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## క్రాంతి కుమార్ ది పోలీసుల కుల దురహంకార హత్యే

-కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్




ఎమ్మిగనూరు. పల్లె వెలుగు జూన్ 1 6 మాదిగ యువకుడు పేరుపోగు క్రాంతి కుమార్ మృతి పోలీసుల కుల దురహంకార హత్యేనని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ( కెవిపిఎస్) మండల ప్రధాన కార్యదర్శి సప్పోగు తిమ్మన్న మండల ఉపాధ్యక్షులు కలు గొట్ల మాల రాజా రమేష్ టౌన్ ప్రెసిడెంట్ సుమాల రాజు సహాయ కార్యదర్శి గుంటెప్ప గంగన్న లు డిమాండ్ చేశారు. ఈ విషయమై శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విజయవాడలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన యువకుడు పేరుపోగు క్రాంతికుమార్ మృతి చెందడం అత్యంత విషాదకరమైన ఘటన అని, మూడు నెలలుగా పోలీసులు స్టేషన్ కు పిలిపించి వేధింపులకు గురి చేశారని కుటుంబ సభ్యులు చెబుతున్నారన్నారు. తన మరణానికి కృష్ణలంక సీఐ నాగరాజే కారణమని క్రాంతి కుమార్ సెల్ఫీ వీడియోలో పేర్కొన్నట్లు వస్తున్న సమాచారం దళితుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన ఒక యువకుడు నిరంతర పోలీసు వేధింపుల మధ్య ప్రాణాలు కోల్పోవడం సాధారణ ఘటనగా చూడలేమన్నారు. ఇది కేవలం ఒక మరణం కాదని కుల అహంకారం, అధికార దుర్వినియోగం, అణ గారిన వర్గాల పట్ల ఉన్న వివక్ష అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత వర్గాలపై హత్యలు, అత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు మితిమీరి పోయావని ఆవేదన చెందారు. అధికార పార్టీ అండతో పోలీసులు మాదిగ యువకుడు క్రాంతి కుమార్ ను వెంటాడి, వేటాడి వేధించి ఆత్మహత్యకు కారణమయ్యారని క్రాంతి కుమార్ మరణం పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి నాయకులు, పోలీసులు భారత రాజ్యాంగం వదిలి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని భుజాన వేసుకున్నారని ఆరోపించారు. కృష్ణలంక పోలీసుల వేధింపులు భరించలేక తాను ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ క్రాంతి కుమార్ స్వయంగా వీడియో వాంగ్మూలం ఇవ్వడం పోలీసులు ఆకృత్యాలకు నిదర్శనమని కెవిపిఎస్ నాయకులు స్పష్టం చేశారు. దళితులపై దాడులు పరంపరంగా కొనసాగితే దళితుల ఆగ్రహం చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

## నిబంధనలు పాటించని స్కూల్ బస్సులు సీజ్ చేస్తాం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూన్ 19, సూర్యాపేట జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు రవాణా శాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా రవాణా అధికారి (డీటీవో) పురుషోత్తం రెడ్డి హెచ్చరించారు. జిల్లాలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 550 ప్రైవేట్ స్కూల్ బస్సులు ఉండగా ఇప్పటికే 400కు పైగా బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు వెల్లడించారు. ఇంకా ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోని బస్సుల యాజమాన్యాలు వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి తనిఖీలు పూర్తి చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, ఫిట్‌నెస్ లేని బస్సులను రోడ్డుపై నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులను సీజ్ చేయడంతో పాటు సంబంధిత యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రవాణా శాఖ సూచనలను తప్పనిసరిగా అమలు చేయాలని డీటీవో కోరారు.

# ఎమోషనల్ (భావోద్వేగ) మానసిక ఒత్తిడి సమస్యల నుంచి బయటపడటానికి కొన్ని పద్ధతులు పాటించాలి..

(డాక్టర్ బాలాజీ సింగ్ సైకాలజిస్ట్ )



నంద్యాల జిల్లా గడివేముల మండలం స్థానిక జెఎస్డబ్ల్యు వారి ఆధ్వర్యంలో డాక్టర్ బాలాజీ సింగ్ సైకాలజిస్ట్ మహిళ కుట్టు మిషన్ సెంటర్ నందు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమోషనల్ మానసిక ఒత్తిడి వాటిని అధిగమించడానికి భావోద్వేగ నియంత్రణ ( జు ఎ శీ ఁ ఆ శీ అ ఖ శ్రీ =వస్త్రబశ్రీఫ్ఆశీఅ) చాలా ముఖ్యం. భావోద్వేగాల వల్ల ఒత్తిడి, ఆందోళన కలగకుండా ఉండాలంటే కొన్ని చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మానసికంగా దృఢంగా ఉండవచ్చు. భావోద్వేగ నియంత్రణకు తీసుకోవాల్సిన ప్రధాన జాగ్రత్తలు:పరిస్థితులను బట్టి ఆలోచించండి: ఏ విషయాన్నీ కేవలం మనసుతోనే కాకుండా, వాస్తవ పరిస్థితులను బట్టి అన్ని కోణాల్లోనూ ఆలోచించాలి.భావోద్వేగాలను గుర్తించండి: మీకు కోపం, బాధ లేదా నిరాశ కలిగినప్పుడు.ఆ భావోద్వేగాన్ని గుర్తించి, దాన్ని అణచివేయకుండా స్వీకరించడం మంచిది.దీర్ఘదర్శనం ఏదైనా ప్రతికూల సంఘటన జరిగినప్పుడు, మీ ఆలోచనా విధానాన్ని మార్చుకుని, ఆ పరిస్థితిని వేరే కోణం నుండి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి.దూరంగా ఉండటం సర్దుబాటు: మిమ్మల్ని అధికంగా బాధపెట్టే లేదా అతిగా స్పందించేలా చేసే పరిస్థితులకు దూరంగా ఉండటం లేదా వాటికి అనుగుణంగా సర్దుబాటు చేసుకోవడం నేర్చుకోవాలి. మానసిక సైకాలజిస్ట్ డాక్టర్ పరీక్ష తగిన సహాయం తీసుకోండి: సమస్యలను ఒంటరిగా మోయకుండా నమ్మకమైన స్నేహితులు, కుటుంబ సభ్యులతో పంచుకోవాలి. అవసరమైతే నిపుణుల సలహా తీసుకోవాలి ఎంతో మంచిది .భావోద్వేగ నియంత్రణకు సంబంధించిన పద్ధతులు మరియు వాటిని ఆచరించే విధానం గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుబ్బరామిరెడ్డి, జెఎస్డబ్ల్యు సి ఎస్ ఆర్ టీం. విజయలక్ష్మి, కుట్టు మిషన్ కేంద్రం (జూట్) శిక్షణ కేంద్రంలో పనిచేస్తున్న మహిళలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే'సక్రమంగా నిర్వహించండి.

(గ్రామ పరిపాలన అధికారి)స్పెషల్ ఆఫీసర్ వీరశేఖర్



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి గ్రామ సచివాలయం నందు నిర్వహించిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే గురించి గ్రామ పరిపాలన ప్రత్యేక అధికారి వీరశేఖర్ , సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సర్వే (ఖఖీూ) అనేది రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సమగ్రమైన డిజిటల్ డేటాబేస్ను రూపొందించడానికి చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం. ఈ సర్వే ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు సంక్షేమ ఫ:ాలను పారదర్శకంగా, నేరుగా అందించే లక్ష్యంతో ప్రతి పౌరుని మరియు కుటుంబం యొక్క సమగ్ర వివరాలను సేకరిస్తుంది.ఈ సర్వేకు సంబంధించిన ముఖ్యమైన విషయాలు:సర్వే యొక్క ముఖ్య ఉద్దేశ్యం: అర్హులైన లబ్ధిదారులెవరూ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా చూడటం, దొంగ ఓట్లను/లబ్ధిదారులను తొలగించడం, మరియు ప్రభుత్వ సేవలను త్వరితగతిన అందించడం దీని ప్రధాన లక్ష్యం.సేకరించే వివరాలు: కుటుంబ సభ్యుల డెమోగ్రాఫిక్ వివరాలు, విద్య, ఉపాధి, ఆదాయం, ఆరోగ్యం, ఆస్తులు మరియు సామాజిక వర్గం వంటి సమగ్ర సమాచారం సేకరిస్తారు.ప్రక్రియ: గ్రామ మరియు వార్డు సచివాలయ సిబ్బంది నేరుగా ఇంటింటికీ వెళ్లి, ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా ఆధార్ బేస్డ్ ఈ-కేవైసీ పూర్తి చేసి వివరాలను నమోదు చేస్తారు.సరిచూసుకోవడం: సచివాలయాల్లో లేదా ప్రత్యేకంగా నిర్వహించే గ్రామ సభల ద్వారా ప్రజలు తమ కుటుంబ వివరాలను జాబితాలో సరిచూసుకొని, అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది.సచివాలయ ఉద్యోగులు మొబైల్ యాప్ ద్వారా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పూర్తి చేసే విధానం పై నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది , ఆశ వర్కర్లుపాల్గొన్నారు.

# పర్మిషన్ లెటర్ లో "ఇంటర్నేషనల్ " స్కూల్ అని ఉండదు.

- **బయట మాత్రం "ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ " అని ప్రచారం చేస్తున్న యాజమాన్యం .**
- **సి బి ఎస్ ఈ బోర్డు పర్మిషన్ ఇవ్వకపోయినా అక్రమంగా అడ్మిషన్లు చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్న "ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం "**
- **తల్లిదండ్రులు ఎవరు ఆ పాఠశాలలో విద్యార్థులను చేర్పించవద్దు.**
- **ఆధారాలతో సహా ఈరోజు డిప్యూటీ డిఇఓ కి ఫిర్యాదు.**




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా" ఇంటర్నేషనల్" ట్యాగ్ వాడుతూ లక్షలాది రూపాయలు విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్న "ఢిల్లీ పబ్లిక్ స్కూల్" యాజమాన్యం పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని పి డి ఎస్ యు, ఎన్ ఎస్ యు ఐ, పి ఎస్ యు సంఘాల ఆధ్వర్యంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శంకర్ ప్రసాద్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

సానుకూలంగా స్పందించిన "డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్" మీరు ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ చేసి నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న ఇంటర్నేషనల్ అనే పేరు తొలగిస్తామని ఆ పాఠశాలకు నోటీస్ ఇస్తామని అయినా వారు మారని పరిస్థితిలో పాఠశాల గుర్తింపు రద్దు చేస్తామని తెలియజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ఎ రాంబాబు , ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి ఏ నిరంజన్ , పి ఎస్ యు జిల్లా కార్యదర్శి ఏ సురేష్ పాల్గొన్నారు.

# పులిమద్ది గ్రామం గో టు విలేజ్ కార్యక్రమం.







పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందాక్రిష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మున్నంగి నాగరాజు అన్న సూచనల మేరకు 40 రోజులు గో టు విలేజ్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత విద్య వుద్యోగం ఉపాధి అవకాశలు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి పులిమద్ది గ్రామ అధ్యక్షులు నల్లగట్ల శ్రీరాములు మరియు పూల నాగేంద్ర మాదిగ అధ్యక్షతన జరిగిన గో టు విలేజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు . ఈ సందర్భంగా రిటైర్డ్ మునిసిపల్ కమిషనర్ ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు బుచ్చర్ల నరసింహులు మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మందాక్రిష్ణ మాదిగ అన్న మనకు సాధించిన ఎస్ సి వర్గీకరణ ఫలాలు మన అందరికి అందాలంటే మన పిల్లలను మనం చదివించుకుని వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకోవాలని మన బానిస బతుకులు మారాలి అంటే విద్య ఒక్కటే మన ఆయుధం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు నంద్యాల మండల ఇంచార్జ్ అయిన భూపనపాటి నరసింహులు మాదిగ ,

ఎమ్మార్పీఎస్ నంద్యాల మండల అధ్యక్షుడు సానికల రాము మాదిగ, ఎం ఎస్ పి జిల్లా నాయకులు మంల్లెల శివలింగం మాదిగ , ఎంఎస్ఎఫ్ నాయకులు ఎన్.రవితేజ మాదిగ, మరియు పులిమద్ది గ్రామ పెద్దలు మహిళలు భవిష్యత్ తరాల పిల్లలు పాల్గొనడం జరిగింది.

# వన్ మంత్ -- ఫోర్ విజిట్”

# కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరులో ప్రత్యేక గ్రీవెన్స్ వేదిక.

## ప్రతి సమస్యపై అధికారుల వ్యక్తిగత బాధ్యత, ప్రజలకు నేరుగా సమాచారం అందజేయాలి.

**☛అర్జీలపై క్షేత్రస్థాయి పరిశీలనతో నెల రోజుల్లో పరిష్కారం లక్ష్యం.**

**☛జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు ఆత్మకూర్.



ప్రజల నుంచి అందిన వినతులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. “వన్ మంత్ -- ఫోర్ విజిట్” కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని ఎం.ఎం. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమాలతో పాటు, ప్రతి నెల ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసి అక్కడ వరుసగా నాలుగు వారాల పాటు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత నెలలో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేసిన ఈ విధానాన్ని ప్రస్తుతం శ్రీశైలం నియోజకవర్గంలో కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను నేరుగా ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీలు సమర్పించిన వారికి రశీదులు అందజేసి, వచ్చే బుధవారం లోపు ఆయా గ్రామాల్లో అధికారుల బృందాలు పర్యటించి సమస్యలను పరిశీలిస్తాయని తెలిపారు. ఇళ్లు, స్థలాలు, పెన్షన్లు, రెవెన్యూ అంశాలు, భూమి వివాదాలు సహా ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ఈ వేదిక ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.





సమస్యల స్వభావాన్ని బట్టి మండల, నియోజకవర్గ, జిల్లా లేదా రాష్ట్ర స్థాయిలో పరిష్కార చర్యలు చేపడతామని, రాష్ట్ర స్థాయికి పంపాల్సిన అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ పరిష్కారం సాధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, అవసరమైన చోట వ్యక్తిగతంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కార పురోగతిపై నిరంతర సమీక్ష ఉంటుందని, పూర్తి చేసిన పనులు, ఆర్థిక అనుమతులు పొందిన అంశాలు, ఆర్థికేతర సమస్యల పరిష్కార వివరాలను క్రమం తప్పకుండా నివేదించాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. త్వరలో అధికారులకు ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించి కార్యాచరణను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు.

*శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో జిల్లా కేంద్రానికే పరిమితమైన గ్రీవెన్స్ వ్యవస్థను ఇప్పుడు నియోజకవర్గ స్థాయికి విస్తరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం కలిగిందన్నారు. నెలలో వచ్చే నాలుగు వారాల్లో ఒక్కో మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా క్రమపద్ధతిలో తమ సమస్యలను అధికారులకు వివరించి, ఈ ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.*

### ప్రత్యేక పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన వినతులు

1)ఆత్మకూరు మండలానికి చెందిన షేక్ రిజవ్వాన తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, ప్రస్తుతం తన అత్తగారి హౌస్‌హోల్డింగ్ మ్యాపింగ్‌లో తన భర్త హుస్సేన్ పేరు లేకపోవడంతో, ఆయన పేరును కూడా అదే హౌస్‌హోల్డింగ్ మ్యాపింగ్‌లో చేర్చాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

2)ఆత్మకూరు పట్టణానికి చెందిన సి. ఆది నారాయణమ్మ, సర్వే నంబర్ 971లో ఉన్న తన 3 ఎకరాల భూమిని బాలస్వామి అనే వ్యక్తి ఆక్రమించి సాగు చేస్తున్నాడని ఆరోపిస్తూ, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఎస్పీకి వినతిపత్రం సమర్పించారు. 3)ఆత్మకూరు పట్టణంలోని ఇందిరా గాంధీ నగర్‌కు చెందిన కె. రూపవతి, తాను గతంలో మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో పనిచేసినప్పటికీ ప్రస్తుతం ఉద్యోగం మానేశానని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వ రికార్డుల్లో తాను టీజీటీ హిందీ ఉపాధ్యాయురాలిగా, ప్రభుత్వ ఉద్యోగిగా నమోదై ఉండటంతో “తల్లికి వందనం” పథకం ప్రయోజనం అందడం లేదని పేర్కొన్నారు. అందువల్ల తన పేరును ప్రభుత్వ ఉద్యోగుల జాబితా నుంచి తొలగించి సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

---

# జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవ

# ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

**☛ప్రజల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచండి**

**☛జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్**

నంద్యాల, జూన్ 19:– జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలో చేపడుతున్న “యోగాంధ్ర” కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం యోగాంధ్ర, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 21న జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించనున్న “యోగాంధ్ర” కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో గుర్తించి యాప్ లో నమోదు చేసిన అన్ని యోగా వేదికల వద్ద సమర్థవంతమైన ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యోగా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న “స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమాన్ని నిజమైన స్ఫూర్తితో నిర్వహించాలన్నారు. మొక్కుబడి రీతిలో కేవలం లక్ష్య సాధన కోసమే కాకుండా పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో ప్రజల్లో అవగాహన కల్పించేలా కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను నిర్ణీత సమయానికి యాప్‌లో అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు.**

జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి పౌరుల నమోదు, వేదికల నమోదు, ట్రైనర్ల మ్యాపింగ్ వంటి ప్రక్రియలు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. ప్రస్తుతం నమోదైన పౌరులకు యోగా శిక్షణ అందించి, శిక్షణ పొందిన వారి హాజరు వివరాలను యాప్‌లో నమోదు చేయడం అత్యంత ముఖ్యమైన అంశమని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది పాల్గొనేవారు, 4,600 యోగా వేదికలు నమోదు చేయబడినట్లు వెల్లడించారు. ప్రతి వేదిక జియో ట్యాగింగ్ చేయబడిందని, ఆయా వేదికల వద్దే యోగా కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం హాజరు, ఫోటోలు, ఇతర వివరాలను వేగంగా అప్‌లోడ్ చేసేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లను జెసి ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉన్నత విద్య, ఇంటర్మీడియట్ విద్యా శాఖల సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

*అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలకు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి వారి సౌలభ్యానికి అనుగుణంగా సమయాలను సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామం, సచివాలయ స్థాయిలో యోగా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.*



---

# కంటికి కంప తగిలితే కళ్ళు పోవాల్సిందే



దొర్నిపాడు జూన్ 19 పల్లె వెలుగున్యూస్ నిత్యంరైతులు,వాహనదారులు రద్దీగా ప్రయాణించే ఉయ్యాలవాడ నుండి దొర్నిపాడుఆర్ అండ్ బి రోడ్డుముల్లపొదలతోకప్పుకొనిపోయికనిపి ంచకుండదర్శనమిస్తుంది, పగలు ,రాత్రి సమయాలలో మెలుకువతోజాగ్రత్తగా ప్రయాణించకుండా ఆదమరిచి ప్రయాణిస్తే రోడ్డుకు ఇరువైపులకత్తులలఉన్న కంపచెట్లముళ్ళు కండ్లకు తగిలితే ప్రయాణికుల కళ్ళు పోవాల్సిందే, ముళ్లపదలకు తోడు రోడ్డు గుంతల మయంగా మారింది, రానున్న వర్షాకాలంలో రైతులు, టాక్టర్ వంటి వాహనాలతో పంటలు సాగు చేసుకోవాలన్న ఎదురుగావస్తున్న వాహనా లుగుద్దుకొని ప్రమాదాలు జరగకుండా నివారించుకోవాలన్న రహదారినడకప్రయాణం నరకంగా ఉందని దొర్నిపాడు ఉయ్యాలవాడ రెండు మండలాల రైతులు ప్రజలు అంటున్నారు, కొత్త రహదారి వేయకున్నా పర్వాలేదు గుంతలను పూడ్చి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప పొదలనుతొలగిస్తే చాలంటూ కోరుచున్నారుప్రజలు, రోడ్డు రవాణా మంత్రి రైతుల ఇబ్బందులను ప్రమాదాలను గుర్తించి రోడ్డు మరమత్తు పనులను చేయించాలని రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు కంపచెట్ల ముల్లులు కండ్లకు తగిలి కండ్లుపో కముందే రోడ్డు పనులు చేస్తే బాగుంటుందంటున్నారు ప్రజలు

---

# విద్యార్థులే భవిష్యత్ భారత నిర్మాణ శిల్పులు

**-డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి**









పల్లెవెలుగు –ప్యాపిలి “విద్యార్థులే దేశ భవిష్యత్తుకు నిజమైన నిర్మాణ శిల్పులు” అని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి, మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న రాగనిత్య, మనీషా, లహరి, హర్షవర్ధన్ ఇతర విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు: ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కృషి, పట్టుదల ఎంతో అభినందనీయమని, వారు తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన వసతులు లేకపోయినా, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివితే అద్భుతమైన విజయాలు సాధించవచ్చని ఈ విద్యార్థులు నిరూపించారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయి: గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో మున్ముందు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం మండల స్థాయి టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఎమ్మెల్యే శాలువాలు కప్పి, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థుల తల్లిదండ్రులను, వారికి నాణ్యమైన విద్యను అందించిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహులు, ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, తాసిల్దార్ భారతి, సీఐ వెంకట్రాంరెడ్డి, ఎస్సై నాగార్జున, లక్ష్మి నారాయణ యాదవ్, సుదర్శన్, కొండనపల్లె మధు, రామకృష్ణ,రాము, శంకర్, ప్రిన్సిపాల్ మధు, మాణిక్యం శెట్టి, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్,సుంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సర్వేకు సహకరించండి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 19: ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులు ఇంటింటా నిర్వహిస్తున్న సర్వేకు ప్రజలు సహకరించాలని తాసిల్దార్ పద్మావతి చేశారు. శుక్రవారం సాయంత్రం బండి ఆత్మకూరులో బిఎల్వోలు నిర్వహిస్తున్న సర్వే ను తాసిల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పద్మావతమ్మ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక హోటలు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అర్హులైన పౌరులు తమ ఓటు వివరాలను పరిశీలించుకుని, కొత్తగా ఓటరు నమోదు చేసుకోవడం పేర్లు, చిరునామా, వయస్సు తదితర వివరాలతో సవరణలు చేయించు కోవాలని సూచించారు. మరణించినా లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి పేర్ల తొలిగింపు కోసం సంబంధిత దరఖాస్తులను సమర్పించాలని కోరారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎంతో అవసరమని అన్నారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటర్ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని తాసిల్దార్ పద్మావతమ్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అక్బర్ పాల్గొన్నారు

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్వేను గడువులోగా పూర్తి చేయాలి





హోళగుంద పల్లె వెలుగు జూన్ 19 ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్వే నిర్వహణపై శుక్రవారం బూత్ స్థాయి అధికారులతో తహశీల్దార్ లక్ష్మీ రాజు , డిటీ నిజాముద్దీన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేలో పాటించాల్సిన విధి విధానాలపై అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి తప్పిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేసుకొని పారదర్శకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. అలాగే కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల్లో తప్పులు మరియు మార్పుల సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఓటరు జాబితా ఖచ్చితత్వాన్ని కాపాడేందుకు ప్రతి బూత్ స్థాయి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అధికారులు పేర్కొన్నారు.

# ఓటర్ల సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న మండల తాసిల్దార్ వెంకటరమణ,



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక గడివేముల మండలం బిలకల గూడూరు గ్రామం నందు ఓటర్ల సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై గడివేముల తాసిల్దార్ వెంకటరమణ పాల్గొన్నారు . భారత ఎన్నికల కమిషన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఓటర్ల సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో బి ఎల్ ఓ లతో కలిసి ఓటరు జాబితాని పరిశీలించి స్థానిక ఓటర్లలో తీవ్ర వ్యతిరేకత, సర్వత్రా విమర్శలు రాకుండా ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ప్రతి ఇంటికి వెళ్ళి నిర్వహించాలి అని బి ఎల్ ఓ లు సచివాలయాల్లో నిర్వహించడం గమనార్హం ప్రతి ఇంటికి వెళ్లి నిర్వహించాలి అని ఆయన అన్నారు. పోలింగ్ బూత్ పరిధిలో ప్రజలకు బి ఎల్ ఓ లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాల్సిన బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 2,240 గ్రామాల్లో సమగ్ర భూ రీసర్వేకు శ్రీకారం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూన్ 19: తెలంగాణ రాష్ట్రంలో భూసమస్యలు, భూవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల నుంచి దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర భూ రీసర్వే చేపట్టనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలు ఉండగా, తొలి దశలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల నుంచి జిల్లాకు 70 గ్రామాల చొప్పున 2,240 గ్రామాల్లో రీసర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. భూముల సరిహద్దులు, యాజమాన్య హక్కులు, రికార్డులలోని లోపాలను గుర్తించి పారదర్శకంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రీసర్వే ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సిబ్బంది, సాంకేతిక పరికరాలు, పరిపాలనా ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనతో పాటు భవిష్యత్తులో భూవివాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# కర్నూలులో బైక్ దొంగల ముఠా అరెస్ట్: 6 మోటార్ సైకిళ్లు స్వాధీనం!

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (++ం) పరిసర ప్రాంతాల్లో వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను కర్నూలు త్రీటౌన్ మరియు క్రైమ్ కంట్రోల్ స్క్వాడ్ (జజూ) పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ. 5 లక్షల విలువైన 6 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.




**కేసు వివరాలు:** పోలీసుల కథనం ప్రకారం.. రెండు నెలల క్రితం (ఏప్రిల్ 1న) రాత్రి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో పీజీ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వై. నిరంజన్ అనే వ్యక్తి తన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను హాస్పిటల్ మెయిన్ ఔట్ గేట్ వద్ద పార్క్ చేశారు. విధులను ముగించుకుని వచ్చి చూసేసరికి బైక్ చోరీకి గురైంది. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

**పోలీసుల నిఘా - నిందితుల అరెస్ట్:**

ఇటీవల కాలంలో ప్రభుత్వ ఆసుపత్రి మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో బైక్ దొంగతనాలు ఎక్కువవడంతో, కర్నూలు జిల్లా డీఐజీ కమ్ ఇన్‌చార్జ్ ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ టీమ్స్ రంగంలోకి దిగాయి. కర్నూలు ఎస్డీపీఓ (ఋూ) పర్యవేక్షణలో త్రీటౌన్ సీఐ పి. శేషయ్య, సీసీఎస్ సీఐ పూల రామకృష్ణ నేతృత్వంలోని బృందాలు నిందితుల కోసం గాలింపు చేపట్టాయి. శుక్రవారం (19.06.2026) మధ్యాహ్నం 2 గంటల సమయంలో కర్నూలు టౌన్ నంద్యాల చెక్‌పోస్ట్, అరుంధతి నగర్‌లోని టైల్స్ ఫ్యాక్టరీ వెనుక ఉన్న పొదల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను త్రీటౌన్ ఎస్ఐ ఎం. చంద్రశేఖర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు బైక్ దొంగలని తేలడంతో వారిని అరెస్ట్ చేశారు.

**ముద్దాయిల వివరాలు:**

ా-1: ఉప్పర వీరేష్ (27), తండ్రి: యుగంధర్, వృత్తి: జేసీబీ ఆపరేటర్, గ్రామం: పోలకల్లు, సి.బెళగల్ మండలం. ా-2: ముక్కెర రాముడు (33), తండ్రి: ముక్కెర తిమ్మప్ప, వృత్తి: వ్యవసాయం, గ్రామం: వర్కూరు, కోడుమూరు మండలం. స్వాధీనం చేసుకున్న వాహనాలు (మొత్తం విలువ రూ. 5 లక్షలు): నిందితుల నుంచి కింది వాహనాలను రికవరీ చేశారు:

రాయల్ ఎన్‌ఫీల్డ్ (ఖూ36జు౩2962) -- (త్రీటౌన్ పీఎస్ పరిధిలో దొంగిలించబడింది) హెచ్‌ఎఫ్ డీలక్స్ (ఋూ40ూచీ8410) పల్సర్ బైక్ (ఋూ40ు0485) టీవీఎస్ జూపిటర్ (ఋూ40ఎ=2086) స్ప్లెండర్ ప్లస్ (ఋూ39+=9337) స్ప్లెండర్ ప్రో (ఋూ21ఋూ1866) మిగతా 5 బైక్‌లు ఎక్కడెక్కడ దొంగిలించారనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. పోలీసు సిబ్బందికి అభినందనలు:చోరీ కేసును చాకచక్యంగా ఛేదించి, నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐలు పి. శేషయ్య, పూల రామకృష్ణ, ఎస్ఐలు ఎం. చంద్రశేఖర్ రెడ్డి, ఎ. వెంకటేశ్వర్లు, హెచ్‌సీ చెంచన్న, పీసీలు పి. కృష్ణ, ఆర్. కమలే నాయక్, జి.ఎస్. ముజఫర్ రహిమాన్‌లను డీఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# ఈ నెల 24న కర్నూలుకు సీఎం చంద్రబాబు: జొన్నగిరి గోల్డ్ మైన్ సందర్శన!

- ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశం
- భద్రతా చర్యలపై ఎస్పీ విక్రాంత్ పాటిల్ దిశా నిర్దేశం
- స్థానిక యువతకు 1,000 ఉద్యోగ అవకాశాలు: ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఈ నెల 24వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించనున్నారు. తుగ్గలి మండలం జొన్నగిరిలో ఏర్పాటు చేసిన 'జియో మైసూర్ గోల్డ్ మైన్స్' ప్లాంట్‌ను ఆయన సందర్శించనున్నారు. సీఎం పర్యటనను పురస్కరించుకుని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌లతో కలిసి కలెక్టర్ జొన్నగిరిలో హెలిప్యాడ్, మైనింగ్ ఏరియా వ్యూ పాయింట్, ప్రాసెసింగ్ ప్లాంట్ మరియు బహిరంగ సభ స్థల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

దేశంలోనే కీలక మైలురాయి: కలెక్టర్ డా. ఏ. సిరి ఈ సందర్భంగా కలెక్టర్ డా. ఏ. సిరి మీడియాతో మాట్లాడుతూ.. ఈస్టర్న్ ధార్వార్ క్రాటన్ ప్రాంతంలోని బంగారు ఖనిజ నిల్వల ఆధారంగా జియో మైసూర్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ ప్రాజెక్టును 597 హెక్టార్ల విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తోందని తెలిపారు. దేశంలో ప్రైవేట్ రంగంలో అభివృద్ధి చెందుతున్న తొలి బంగారు గనుల ప్రాజెక్టులలో ఇది ఒకటని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ గనిలో రోజుకు 1,000 టన్నుల ఖనిజాన్ని ప్రాసెస్ చేసే సామర్థ్యం ఉందని, ప్రతి టన్ను ఖనిజం నుండి సగటున 1 నుండి 1.5 గ్రాముల బంగారం వెలికితీస్తున్నారని వివరించారు. ప్రస్తుతం వార్షిక ఉత్పత్తి 30 కిలోలుగా ఉండగా, రెండో ప్రాసెసింగ్ ప్లాంట్ నిర్మాణంతో ఉత్పత్తిని మరింత పెంచనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా దేశీయ బంగారం ఉత్పత్తి పెరిగి, దిగుమతుల భారం తగ్గుతుందన్నారు. సీఎం సభకు వచ్చే ప్రజల కోసం తాగునీరు, రవాణా, ఆహారం, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**1000 మంది స్థానిక యువతకు ఉద్యోగాలు: ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు**

పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు మాట్లాడుతూ.. గతంలో వివిధ కారణాలతో ఆలస్యమైన ఈ గోల్డ్ మైన్ ప్రాజెక్టుకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'ఫాస్ట్ ట్రాక్' పద్ధతిలో వేగంగా అనుమతులు మంజూరు చేసి కార్యరూపం దాల్చేలా చేసిందన్నారు. 24వ తేదీన సీఎం చంద్రబాబు గారు ఈ ప్రాజెక్టును పరిశీలించి, అనంతరం బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే వందలాది మందికి ఉపాధి లభించిందని, భవిష్యత్తులో ఓపెన్ మైనింగ్ విస్తరణ ద్వారా స్థానిక యువతకు దాదాపు 1,000 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**పటిష్ట భద్రత: ఎస్పీ విక్రాంత్ పాటిల్**

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లాలో అత్యంత పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. భద్రతా ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మైన్స్ అధికారులకు, పోలీసు సిబ్బందికి ఆయన దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, డీఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మనోహర్, డీపీఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థలకు దీటుగా ప్రభుత్వ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

**ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కోట్ల**

పల్లెవెలుగు -ప్యాపిలి **ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని**

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారని, వారి పట్టుదల, శ్రమ ఎందరికో ఆదర్శమని డోన్ ఎమ్మెల్యే కోట్ల కొనియాడారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి, రాష్ట్రస్థాయిలో కాలేజీ కీర్తిని పెంపొందించిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల అభినందన సభ కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే కోట్ల ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రతిభావంతులైన విద్యార్థులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. **సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి:**

?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ... ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యార్థులు పేదరికంలో ఉన్నప్పటికీ, కష్టపడే తత్వంతో కార్పొరేట్ స్థాయి ర్యాంకులను సాధించడం గర్వకారణమన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉంటారని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను, ఉచిత విద్యా సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. "నాడు-నేడు వంటి విప్లవాత్మక మార్పులతో ప్రభుత్వ కాలేజీలు కార్పొరేట్ సంస్థలకు సవాల్ విసిరేలా రూపుదిద్దుకున్నాయి. కేవలం మార్కులే కాకుండా, విద్యార్థులు పోటీ పరీక్షల్లోనూ నెగ్గేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి" అని ఆయన పేర్కొన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నిజం చేసిన విద్యార్థులతో పాటు, వారికి నాణ్యమైన విద్యను అందించి ప్రోత్సహించిన అధ్యాపక బృందాన్ని, ప్రిన్సిపాల్‌ను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని, విద్యార్థుల ఉన్నత చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటరామిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, రాజా నారాయణమూర్తి, కాజా పీర్, సుదర్శన్, కొంగనపల్లి మధు, రామ్మోహన్, వెంకట్ రెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి,పి ఆర్ఏఈ ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం ,నవీన్,మధు పాల్గొన్నారు.



# రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతున్నాయి

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న కార్యకర్తలకు భూమా కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది**

- వెన్నుపోటు రాజకీయాల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు
- ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ
- కార్యకర్తలే మా బలం
- భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 19, పల్లె వెలుగు**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమ సమాంతరంగా కొనసాగుతున్నాయని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. శుక్రవారం స్థానిక శ్రీరామ ఫంక్షన్ హాల్ లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించి రాజకీయ కక్షసాధింపులకే ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రజలపై, ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేయడం తప్ప ప్రజలకు ఉపయోగపడే ఏ పనులు చేయలేదన్నారు.

ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. *ఆళ్లగడ్డ నియోజకవర్గం కూడా అభివృద్ధి బాటలో వేగంగా పయనిస్తోందని, గ్రామాలు, పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. "వెన్నుపోటు రాజకీయాల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదనీ తీవ్ర స్థాయిలో విమర్శించారు. అభివృద్ధిని చూపించి ఓట్లు అడిగే హక్కు కూటమి ప్రభుత్వానిదేనని*

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలనీ ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి , మాట్లాడుతూ





కార్యకర్తలే మా బలం భూమా కుటుంబ ఐక్యంగా ఆయన అన్నారు టిడిపి పార్టీకి కూటం ప్రభుత్వానికి వెన్నెముక కార్యకర్తలే అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న పార్టీ జెండాను భుజాన వేసుకొని పని చేసిన ప్రతి కార్యకర్తకు భూమా కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు



కార్యకర్తల సమస్యల పరిష్కారానికి నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను మనది ఒక పెద్ద కుటుంబం భూమా కుటుంబం అంటే కేవలం ఒక కుటుంబం కాదు వేలాదిమంది కార్యకర్తలు అభిమానులు ప్రజలతో కూడిన బలమైన కుటుంబం ఈ కుటుంబంలో విభేదాలకు తావు లేకుండా అందరం ఐకంగా ముందుకు సాగాలన్నారు వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు, కూటం ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి ముందుకు సాగుతుంది నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి కార్యకర్తలతో కలిసి పని చేస్తామన్నారు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు .టిడిపి పరిశీలకులు మురళి , బిజెపి నాయకులు లక్ష్మిరెడ్డి, జనసేన నాయకులు మల్లయ్య , ప్రసంగించారు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వృద్ధుల రక్షణకు చట్టాలు పటిష్టం

**కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బి. లీలా వెంకట శేషాద్రి**

**సాయి నగర్ వృద్ధాశ్రమంలో అవగాహన సదస్సు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సమాజంలో వృద్ధుల పట్ల జరుగుతున్న వివక్ష, వేధింపులు మరియు నిర్లక్ష్యాన్ని అరికట్టి, వారికి తగిన రక్షణ కల్పించడమే న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య ఉద్దేశమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి (న్యాయమూర్తి) బి. లీలా వెంకట శేషాద్రి తెలిపారు. జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి సూచనలతో శుక్రవారం కర్నూలు సాయి నగర్, పుల్లయ్య కాలేజీ సమీపంలో గల 'షిరిడి సాయి వృద్ధుల ఆశ్రమం' నందు వృద్ధుల హక్కులు, రక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ.. వృద్ధులకు కావలసిన ఉచిత న్యాయ సహాయం కొరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఎప్పుడైనా సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

జీవన భృతి పొందడం వృద్ధుల హక్కు "తల్లిదండ్రుల మరియు వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం-2007" గురించి ఆశ్రమ వృద్ధులకు ఆయన వివరంగా కల్పించారు. ఈ చట్టం ప్రకారం వృద్ధ తల్లిదండ్రులు తమ పిల్లల నుండి జీవన భృతి (మెయింటినెన్స్) పొందే పూర్తి హక్కును కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. ఒకవేళ పిల్లలు ఈ చట్ట నిబంధనలను ఉల్లంఘించి, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధించబడుతుందని హెచ్చరించారు.

అండగా హెల్ప్ డెస్క్‌లు -- ప్యారా లీగల్ వాలంటీర్లు వృద్ధుల సహాయార్థం ప్రతి వృద్ధాశ్రమం, షెల్టర్ హోమ్స్, బ్యాంకులు మరియు రెవెన్యూ ఆఫీసుల నందు ప్యారా లీగల్ వాలంటీర్స్ (గ్రాఎం) చేత హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు జడ్జి తెలిపారు. వీరు వృద్ధులకు సంబంధించిన లీగల్ ఎయిడ్ అప్లికేషన్లను తయారు చేయడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంలో మరియు పిల్లల నుండి భృతి పొందేందుకు కావలసిన మార్గదర్శకాలను అందించడంలో నిరంతరం సహాయపడతారని చెప్పారు.

టోల్ ఫ్రీ నెంబర్ 15100: వృద్ధులు తమకు ఎలాంటి సమస్యలు ఉన్నా 15100 అనే లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ ద్వారా నేరుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు సంప్రదించి, ఉచితంగా చట్టపరమైన సహాయం పొందవచ్చని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది శివరామ చంద్రరావు, షిరిడి సాయి వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు, ప్యారా లీగల్ వాలంటీర్లు మరియు ఆశ్రమ వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎండలు, వానలు.. మరో 4 రోజులు ఇదే పరిస్థితి!

**తెలంగాణలో వడగాలులు, ఉరుములు-మెరుపులతో కూడిన వర్షాలకు వాతావరణ శాఖ హెచ్చరిక**




తెలంగాణ, ప్రతినిధి, జూన్ 19: రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు వడగాలులు, వర్షాల ప్రభావం కొనసాగనున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న రోజుల్లో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అదే సమయంలో మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు వ్యవసాయ పనుల్లో, ప్రజలు అత్యవసర ప్రయాణాల్లో తగిన జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. వాతావరణ పరిస్థితుల్లో ఆకస్మిక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున అధికారులు ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని గమనించాలని సూచించారు. ప్రజా న్యూస్ నెట్‌వర్క్ ప్రజలకు అవసరమైన వాతావరణ సమాచారాన్ని నిరంతరం అందిస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తోంది.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే డాక్టర్ బీ.వి. జయ నాగేశ్వర్ రెడ్డి**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 19 కడిమెట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి రైతులకు ఆన్‌లైన్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహకార సంఘానికి సంబంధించిన ఎరువుల గోదామును ప్రారంభించారు. రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఓటీపీ విధానం ద్వారా పారదర్శకంగా ఎరువులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సహకార సంఘం ఆవరణలో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని విధాలుగా రైతులకు అండగా నిలుస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు





నాయుడు నాయకత్వంలో రైతుల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై



విమర్శలు చేస్తూ, స్థానికంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అనంతరం గత నెలలో ఎర్రకోట గ్రామ పర్యటన సందర్భంగా గ్రామస్తులు చేసిన విజ్ఞప్తి మేరకు ఎల్ఎల్‌సీ కాలువను పరిశీలించారు. కాలువకు అడ్డంగా ఉన్న మట్టి పిల్లర్లు, సిమెంట్ దిమ్మలు, కట్టెలను తొలగించి నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే మీస్రా, ఔరా-82, ఔరా-83, ఔరా-84 కాలువలను సందర్శించి, కాలువల ఇరువైపులా పెరిగిన కంపు చెట్లను తొలగించి నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కడిమెట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు విరూపాక్షి రెడ్డి, మాజీ అధ్యక్షులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేటీ వెంకటేశ్వర్లు, ఎమ్మిగనూరు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గౌస్ పీరా, డైరెక్టర్లు మురళీకృష్ణారెడ్డి, కేసన్న, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూన్ 21న నిర్వహించే నీట్ పునఃపరీక్షకు పటిష్ట ఏర్పాట్లు.

● జిల్లాలోని 5 పరీక్షా కేంద్రాల్లో 1,521 మంది విద్యార్థుల హాజరు. ● నీట్ అభ్యర్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం. ● సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దు. ● మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పరీక్ష. ● జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**






ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్ (ఎన్ ఈ ఈ టి) పునఃపరీక్షను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి నీట్ పునఃపరీక్ష ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

*ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన నీట్ పునఃపరీక్షను జిల్లాలోని ఐదు కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పీఎస్సీ డిగ్రీ కళాశాల, కేవీఎస్సీ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలోని ఈ ఐదు కేంద్రాల్లో మొత్తం 1,521 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. వీరిలో 432 మంది విద్యార్థులు, 1,089 మంది విద్యార్థినులు ఉండగా, 10 మంది దివ్యాంగ అభ్యర్థులు కూడా పరీక్ష రాయనున్నారని పేర్కొన్నారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5.15 గంటలకు ముగుస్తుందని తెలిపారు. దివ్యాంగ అభ్యర్థులకు ప్రత్యేక సడలింపులతో సాయంత్రం 6.20 గంటల వరకు సమయం కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు అడ్మిట్ కార్డు మాత్రమే తీసుకురావాలని సూచించారు.*

*కష్టపడి సిద్ధమైన విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, స్నాక్స్, నిరంతర విద్యుత్ సరఫరా కోసం జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. అలాగే అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు.*

నీట్ పరీక్షకు సంబంధించిన తప్పుడు ప్రచారాలు, వదంతులు సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున వాటిని నమ్మవద్దని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉన్నతాధికారులను సంప్రదించాలని కోరారు. పరీక్షా కేంద్రాలకు వచ్చే తల్లిదండ్రుల కోసం చలువ పందిళ్లు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అలాగే విద్యార్థులు సులభంగా పరీక్షా కేంద్రాలను గుర్తించేందుకు అన్ని కేంద్రాల వద్ద దిశా నిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. జిల్లా ఎస్పీ సునీల్ షో రాణ్ మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని తెలిపారు. నిర్దేశిత గుర్తింపు పత్రాలు లేని అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో ప్రవేశం కల్పించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్ఓ రామునాయక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, నంద్యాల ఏఎస్పీ మంద జావలి అల్ఫోన్స్, కలెక్టరేట్ ఏఓ సుభాకర్, డీఈఓ జనార్ధన్ రెడ్డి, డీఎంహెచ్ఓ వెంకట రమణ, మున్సిపల్ కమిషనర్ శేషన్న, నీట్ కోఆర్డినేటర్ టి. వెంకటేశ్వర్లు, వివిధ పరీక్షా కేంద్రాల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం.

☛ అనంతపురం జిల్లా లో రెండేళ్ల సుపరిపాలన కార్యక్రమం.

☛ ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.





ఆదోని (పల్లె వెలుగు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వ పాలన ప్రజలకు వివరించడానికి మరియు ప్రజల మనోభావాలను తెలుసుకోవడానికి రెండేళ్ల సుపరిపాలన కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో నుంచి జిల్లా వరకు ఏర్పాటు చేసుకొని ప్రజలతో పంచుకోవాలని తెలపడంతో ఈరోజు అనంతపురం జిల్లాలో రెండేళ్ల సుపరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి కళ్యాణదుర్గశీ ఎమ్మెల్యే అల్మినేని సురేంద్రబాబు రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప వీరశైవ లింగాయత్ చైర్మెన్ స్వప్న ఆర్టీసీ చైర్మన్ పూల నాగేంద్ర వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు క్లస్టర్లు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు జనసేన కుటుంబ సభ్యులు బిజెపి కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు పెద్ద ఎత్తున కార్యకర్తలు ప్రజలు రావడంతో సంతోషభావంతో దిగ్విజయంగా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని అందరూ ఆనందాన్ని వ్యక్తం చేసినారు.

# రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ దుర్మరణం

**కర్నూలు ఫ్లైఓవర్ పై ముందరి వాహనాన్ని ఢీకొట్టిన ఐచర్ కంటైనర్**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని బళ్లారి చౌరస్తా ఫ్లైఓవర్ బ్రిడ్జిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ లారీ డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.

పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... విజయవాడ ఇబ్రహీంపట్నం, రింగ్ సెంటర్, గాంధీ బొమ్మ వీధి, ఆంజనేయ నగర్ (ఇంటి నంబర్: 13-66) కు చెందిన సత్యనారాయణ ఓ జి రెడ్డి (62) వృత్తిరీత్యా డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆయన ఖూ5౩ూూ-3384 నంబర్ గల ఐచర్ కంటైనర్ వాహనంలో బెంగళూరు నుండి హైదరాబాద్ వైపు ఎన్‌హెచ్-44 జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్నాడు.

**క్యాబిన్‌లో ఇరుక్కుపోయి...**

తెల్లవారుజామున సుమారు 6:00 గంటల ప్రాంతంలో కర్నూలు టౌన్ పరిధిలోని బళ్లారి చౌరస్తా ఫ్లైఓవర్ బ్రిడ్జిపై డి-మార్ట్ (ఐ-మీఖీ) స్టోర్‌కు ఎదురుగా వెళ్తుండగా, వాహనం అతివేగంగా ఉండటం వల్ల ముందు వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని గమనించలేదు. నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వెళ్ళి ఆ వాహనాన్ని వెనుక నుండి బలంగా ఢీకొట్టాడు.

ఈ ప్రమాద తీవ్రతకు ఐచర్ కంటైనర్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. డ్రైవర్ సత్యనారాయణ ఎడమ మోకాలికి బలమైన రక్తగాయమై, తల నుదుటిపై వాపుతో తీవ్ర అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి క్యాబిన్ లోపలే ఇరుక్కుపోయాడు.

**ఆసుపత్రికి తరలింపు - వైద్యుల ధృవీకరణ**

సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని, క్షతగాత్రుడిని క్యాబిన్ నుండి బయటకు తీసి కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (++ు) కి తరలించారు. అయితే, క్యాజువాలిటీ వార్డులో పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి మున్సిపల్ కమిషనర్ బి శేషన్న.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచే దిశగా మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న శుక్రవారం ఉదయం పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి శానిటేషన్ పనులను పరిశీలించారు. ప్రధాన రహదారులు, చెత్త సేకరణ కేంద్రాలు, డంపింగ్ పాయింట్ల వద్ద జరుగుతున్న పనులను స్వయంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. పట్టణంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ప్రతిరోజూ సమయానికి సేకరణ చేపట్టాలని, రహదారుల పక్కన చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. చెత్త తరలింపు వాహనాలు నిర్దేశిత సమయాలకు పనిచేయడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్య చర్యలను మరింత వేగవంతం చేయాలని, చెత్త నిల్వ ఉండే ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ విక్రమ్, శానిటేషన్ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి స్థలాల కొరకు డీడీలు కట్టిన వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలి.



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణం కల్లుబావి నందు గతంలో ఇంటి స్థలాల కొరకు 2100/- ప్రకారం డీడీలు కట్టిన వారందరికీ వెంటనే ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, ముక్కన్న, నాయకులు నాగరాజు, మల్లయ్య, నేతప్ప, తదితరులు ఆదోని డిప్యూటీ తహసిల్దార్ బాబు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వీరు మాట్లాడుతూ గతంలో అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాధికారులు ఇంటింటికి సర్వే నిర్వహించి కలుబావి ఏరియా నందు సుమారు 150 మంది వరకు పేదలను గుర్తించి వారి చేత 2100/-ప్రకారం డిడిలు కట్టించుకోవడం జరిగిందని వారు తెలిపారు. అయితే అప్పట్లో రెవెన్యూ అధికారులు సిరుగుప్ప క్రాస్ రోడ్ నందు పేదలందరికీ ఇంటి స్థలాలు చూపించడం జరిగింది. ఇంటి స్థలాలు చూపించి సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వలేదని వారు తెలిపారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, విచారించి డీడీలు కట్టిన కల్లుబావి ప్రాంత ప్రజలందరికీ ఇంటి పట్టాలు ఇచ్చి, పక్క గృహాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 19: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఇరువురు భార్యాభర్తలు గాయాలకు గురై ఆస్పత్రి పాలయ్యారు. అందిన సమాచారం మేరకు కడమల కాల్వ గ్రామానికి చెందిన మంగలి పుల్లయ్య అతని భార్య రామ లచ్చుమ్మ ద్విచక్ర వాహనంపై గ్రామం నుండి వెంగళ్లెడ్డిపేట మీదుగా దైవదర్శనానికి వెళ్తూ ఉన్నారు. అదే సమయంలో బి కోడూరు చెరువు నుండి ట్రాక్టర్ల ద్వారా మట్టిని పొలాలకు త్రవ్వే పనులకు పూనుకున్నారు. ట్రాక్టర్ మట్టిని అన్లోడ్ చేసి వస్తు ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న దంపతులను ఢీకొన్నట్లుగా తెలుస్తోంది. దీంతో రామలక్ష్మమ్మ తలకు రక్త గాయాలు కాగా, భర్త పుల్లయ్యకు, భుజాలపై నడుముపై మూగ దెబ్బలు తగిలాయని తెలుస్తోంది. ఈ సమాచారం తెలిసిన వెంటనే మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు రాగాల వెంకటరమణ కడమల కాలవ గ్రామం నుండి బి కోడూరుకు చేరుకొని బాధితులను ఇద్దరినీ తన వాహనంలో చికిత్స నిమిత్తం నంద్యాల ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. ఇం దుకు కారణమైన, డ్రైవర్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా సమాచారం. ప్రస్తుతం దంపతులు ఇరువురు కోరుకుంటున్నారని కడమ కాల్వ గ్రామస్తులు పేర్కొన్నారు

# ఆలయాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయండి.. దేవాదాయ శాఖ అధికారులకు మంత్రి బీసీ సూచన.



పల్లె వెలుగు బనగానపల్లె. దేవాదాయ శాఖలో పనిచేయుచున్న ప్రతి అధికారి దేవస్థానములు అభివృద్ధే ధ్యేయమనే భావనతో పని చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బనగానపల్లె పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు జిల్లా దేవస్థానముల ఇంజనీరింగ్, కార్య నిర్వహణ అధికారులతో దేవస్థానముల యందు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.జి.యఫ్ నిధుల నుండి జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పనిచేయు విషయముపై పటిష్టమైన చర్యలు గైకుని పనులు వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా దేవస్థానం యందు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈఈ శ్రీనివాస ప్రసాద్, జిల్లా దేవదాయ శాఖ అధికారి పాండురంగారెడ్డి, నందవరం ఈవో శ్రీనివాసరెడ్డి, ఈవోలు వీరయ్య, తనిఖీ అధికారి హరిచంద్ర రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఏఈ కిరణ్, స్థపతి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com